

# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 13 - మే - 2026 - పేజీలు 08




## వెనుకబడిన తరగతుల విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడతాం..

**టెన్త్, ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులను సత్కరించిన రాష్ట్ర మంత్రి ఎస్. సవిత**




**అనంతపురం. మే 12 మనం న్యూస్ ప్రతినిధి:** వెనుకబడిన తరగతుల విద్యార్థుల అభ్యున్నతికి తమ కూటమి ప్రభుత్వం పాటుపడుతుందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలేబీసీగురుకులాలు,బీసీహాస్టళ్ల విద్యార్థులనురాష్ట్రబీసీ,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత

మిగతా 2లో

## విలేఖరి లక్ష్మీనారాయణకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుంది

ప్రజాసంఘాల నాయకుల స్పష్టీకరణ



**అనంతపురం మే 12 మనంన్యూస్ :** మనం దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ కొత్తూరు లక్ష్మి నారాయణ శ్రీ గీతం కాలేజీ అక్రమాలపై రాసిన వార్తలను జీర్ణించుకోలేని శ్రీ గీతం కాలేజీ కరస్పాండెంట్ మనీషా నాయర్, ఆమె గుండాలు అనంతపురం పట్టణంలో పట్టపగలు, లక్ష్మీనారాయణ ఇంటిలోకి ఆయుధాలతో అక్రమంగా తరబడి విచక్షణ రహితంగా దాడి చేసి, చిత్రహింసలకు గురిచేసి కాళ్లు పట్టించుకున్న మనిషా నాయర్ ను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని, మరియు నేడు బుధవారం ఉదయం 10 గంటలకు అనంతపురం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి అందరూ తప్పకుండా హాజరు కావాలని. ,బీఎస్పీ నాయకులు గద్దల నాగభూషణం, చిందనూరు నాగరాజు, అంకె కుల్లాయప్ప, హరి ప్రసాద్, లక్ష్మీనారాయణ, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్‌కమిటీ మెంబర్ ఎల్లన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకర్, చిన్న ఆంజనేయులు,

మిగతా 2లో



## ప్రభుత్వ కొలువలో.. జిత్తులమారి నక్క !




- పంచాయతీ కార్యదర్శిగా పలుచోట్ల 'భో' పాడు పనులు
- ఆధార్ మార్చి రూ.కోట్లు విలువైన బ్రాహ్మణుడి భూమి మింగుళ్ళు కక్కుళ్లు వెలుగులోకి..
- కాళ్లు పట్టుకొని బ్రాహ్మణుడి దయాదాక్షిణాలతో ఫిర్యాదు లేకుండా బయటపడిన వైనం
- ఉన్నతంగా విచారిస్తే.. పోస్ట్ ఊస్టింగే, కటకటాలే !
- ఇదీ ఓ పంచాయతీ కార్యదర్శి అతి దాహం.. ఓ తహసిల్దార్‌ను కూడా చిక్కుల్లోకి..

**రాజ్యాన్ని ఏలే రాజు మెత్తబడితే.. సైనికుడే లేచి కూర్చొని, నేనే 'రా'రాజు అని విర్రవీగినట్లుగా తయారవుతుంది కొందరు ప్రభుత్వ ఉద్యోగుల వ్యవహారం. జిల్లా కలెక్టర్ పాలన పర్యవేక్షణ కొరవడడం వల్లే కొందరు ఉద్యోగులు దొంగలుగా మారుతున్నారన్న బహిరంగ విమర్శలు అనంతపురం జిల్లాలో తారస్థాయికి చేరుతున్నాయి. రాత్రికి రాత్రే కోటీశ్వరులుగా మారిపోవాలనే ధనాశతో చేయకూడని పనులు దొంగల కంటే హీనంగా చేస్తున్నారు. జిల్లాలో అటు ఇటు వారసత్వం లేని బాగా ఆస్తులు ఉన్న అమాయక బ్రాహ్మణులు, వేద పండితుల ఆస్తులపై కన్నేశారు. వారికే తెలియకుండా విలువైన వారి భూములను సైతం నకిలీ పత్రాలతో కాజేస్తున్న ఉదంతాలు వెలుగులోకి రానివి ఎన్నో.. అలాంటి సంఘటనే ఒకటి వెలుగులోకి ఇలా వచ్చింది.**

***అనంతపురం, మే 12 మనంన్యూస్ :***

అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని ప్రధాన రహదారికి అనుకొని ఉన్న ఓ బ్రాహ్మణుడి భూమిపై కన్నేశారు. అనుకున్నదే తడవుగా ఆయన గురించి ఆరా తీసి, ఆయనకు అటు ఇటు ఎవరూ లేరని గుర్తించి దొంగ డాక్యుమెంట్లు సృష్టించి.. అది కూడా ఆధార్ ఏమార్చి అటు రెవెన్యూలో వన్‌బి అడంగల్ ఎక్కించుకొని ఎనీ వేర్ కింద రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ దొంగ రిజిస్ట్రేషన్ చేసుకోవడంలో ఆ పంచాయతీ కార్యదర్శికి రిజిస్ట్రేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు బాగా సహకరించారు. ఆధార్ కార్డు మార్చి ఆ భూమి ఈ బ్రాహ్మణుడిదే అన్నట్లుగా (అపరిచిత వృద్ధుడిని తీసుకెళ్లి) విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇక నిజమైన ఆ భూమి యజమాని అయిన ఆ బ్రాహ్మణుడు రాడులే, రాలేడులే.. అని భావించి, వచ్చినా ఆయన ఏమీ చేయలేడులే నోరులేని వ్యక్తి.. తమదే చెల్లుతుంది అన్నట్లుగా భావించారు. అయితే రిజిస్ట్రేషన్ చేసుకున్న సమయంలో నిజమైన భూ యాజమానికి ఓటీపీ రావడంతో అవాక్కు చెంది జాగ్రత్త పడడం జరిగింది. ఈ విషయాన్ని జిల్లా రిజిస్ట్రేషన్ అధికారులు దృష్టికి తీసుకొని వెళ్ళగా.. వారు సైతం జరిగిన తప్పిదాన్ని పరిశీలిస్తూ.. తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రభుత్వ దొంగను అక్కడికి పిలిపించగానే.. కాళ్లబేరం మొదలు పెట్టాడని తెలిసింది. అయితే ఆ మంచి బ్రాహ్మణుడు మొదట కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తారని చెప్పినప్పటికీ, ఈ ప్రభుత్వ దొంగ ఉద్యోగి కాళ్లమీద పడి పిల్లలు ఉన్నారని కన్నీరు పెట్టడంతో పాపం ఆ బ్రాహ్మణుడు అతన్ని వదిలేశాడట.. ఆధార్ మార్చి చేసుకున్న

-మిగతా 2లో

## జిల్లా రైల్వే అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టం

- గుంతకల్లు కేంద్రంగా రెండు కీలక రైల్వే సేవలను ప్రారంభించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ప్రారంభమైన గుంతకల్లు మార్కాపూర్ రోడ్ పాసింజర్ రైలు. తిరుమల ఎక్స్‌ప్రెస్ విస్తరణ సేవలు






**అనంతపురం. మే 12 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రెండు కీలక రైల్వే సేవలకు మంగళవారం గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ఘనంగా శ్రీకారం చుట్టబడింది. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషి ఫలితంగా మంజూరైన గుంతకల్లు మార్కాపూర్ రోడ్ నూతన రోజువారీ పాసింజర్ రైలు (నెం. 57407/57408), తిరుమల ఎక్స్‌ప్రెస్ (18521/18522)

మిగతా 2లో

## సీఎం కేంద్ర రక్షణ శాఖ మంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

బీడుపల్లి సభా స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్



**పుట్టపర్తి, మే 12 మనంన్యూస్ :** ఈనెల 15న ముఖ్యమంత్రి కేంద్ర రక్షణ శాఖ మంత్రి పర్యటన నేపథ్యంలో పుట్టపర్తి మండలం బీడుపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మంగళవారం పరిశీలించారు.సభా కార్యక్రమాన్ని విజయవంతంగా ర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. సభా వేదిక నిర్మాణం, ప్రజలకు కూర్చునే సదుపాయాలు, తాగు నీటి వసతి, పారిశుధ్య నిర్వహణ,

మిగతా 2లో

## జిల్లా రైల్వే అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టం

సేవల విస్తరణను ఎంపీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గుంతకల్లు రైల్వే స్టేషన్ ప్రాంగణం ప్రజల సందడితో కళకళలాడింది. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లా ప్రజల ప్రయాణ సౌకర్యాల మెరుగుదల కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. గుంతకల్లు మార్కాపూర్ రోడ్ రైలు సేవ సాధారణ ప్రజలకు, ముఖ్యంగా నంద్యాల, మార్కాపూర్ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులకు ఈ రైలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అలాగే తిరుమల ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు వరకు విస్తరణతో ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రయాణం మరింత సులభతరం అవుతోందన్నారు. ఈ సేవల మంజూరుకు సహకరించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిలకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రయాణికులు అందరూ ఈ నూతన రైలు సేవలను వినియోగించుకొని సౌకర్యవంతమైన ప్రయాణాన్ని పొందాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. కార్యక్రమంలో డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం శివ ప్రసాద్, సీనియర్ డీసీఎం మనోజ్, సీనియర్ డీఓఎం ఎం. శ్రావణ్, సీనియర్ డీఎస్‌టీఈ చంద్రశేఖర్, లేబర్ అండ్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వెంకట శివుడు, కూటమి నాయకులు నారాయణ స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హిమబిందు, బీజేపీ నాయకులు రామాంజనేయులు, విజయలక్ష్మి, సిపిఐ జిల్లా నాయకులు జగదీష్, ఆరెకటిక చైర్మన్ హరికృష్ణ, జిల్లా హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు, భాస్కర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు జి. జగదీష్, జనసేన నాయకులు మణికంఠ, పూల రమణ, డీఆర్‌సీ మెంబర్ శివప్రసాద్, యాదవ డైరెక్టర్ మస్తాన్, హ్యూమన్ రైట్స్ నాయకులు అఖిల్ నాయుడు, శ్రీనాథ్ గౌడ్, పవన్ గారు, హరి, టిడిపి నాయకులు నౌషద్ ఆలీ, మూల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం కేంద్ర రక్షణ శాఖ మంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

పార్కింగ్‌ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పర్యటనకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతోపనిచేయాలనిఅధికారులనుఆదేశించారు. ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసు కోవాలని, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్ సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక శాఖఅప్రమత్తంగాఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. భద్రతా పరంగా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మరియు కేంద్ర మంత్రివర్యుల పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# ప్రభుత్వ కొలువులో.. జిత్తుల మారి నక్క !

(మొదటి పేజీ తరువాయి)

ఈ దొంగ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి తమదైన రీతిలో నిఘా, విజిలెన్స్ అధికారులు విచారణ మొదలుపెడితే.. ఆ పంచాయతీ కార్యదర్శికి కటకటాలు తప్పవని, పోస్ట్ ఉస్టింగే అని తెలుస్తుంది. అంతేకాదు ఇతనికి సహకరించిన రెవెన్యూ మండల అధికారిపై కూడా క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. మరో కథనంలో (ఆ భూమి ఎక్కడిది, రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగి ఎవరు, ఏవిధంగా ఏ నకిలీ డాక్యుమెంట్లును పొద్దపరిచి రిజిస్ట్రేషన్ చేసుకున్నారనే విషయాలను) ఆరా తీస్తూ కూపి లాగగా.. వెతికిన తీగ కాళ్లకు తగిలింది. ఆయనో ప్రభుత్వ ఉద్యోగి (గ్రామ పంచాయతీ కార్యదర్శి) అని తెలిసింది. ఈయనగత ప్రభుత్వంలోఓఎమ్మెల్యే వద్ద వ్యక్తిగత సహాయకుడిగా కూడా పని చేశాడని తెలుస్తుంది. ఇంటెలిజెన్స్ విభాగం విచారిస్తే.. ఆ రెవెన్యూ ఉద్యోగికి పోస్టింగ్ ఊస్టింగే, కటకటాలు కూడా ! ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి.. అది కూడా చేయరాని తప్పు ఆధార్ కార్డు మార్చి భూమి కాజేసిన నేరానికి గాను అతనికి ఉన్నతాధికారులు ఉద్యోగం పీకేయడమే కాకుండా కటకటాలు పాలయ్యేలా శిక్ష వేసే అవకాశం ఉంది. అయితే కాళ్ళ బేరాలతో సమాజంలో మంచి పేరున్న ఆ మంచి బ్రాహ్మణుడిని కమిట్మెంట్ చేసుకుని భూమికి సంబంధించిన ముటేషన్ రద్దు ఈనెల 2వ తేదీన చేసుకున్నట్లు తెలిసింది. అయితే తప్పు తప్పే.. అలా చేయడం ముమ్మాటికి తప్పే.. అడ్డంగా దొరికాడు కాబట్టే దొంగ. ఒకవేళ దొరక్కపోయి ఉంటే ఇలాంటి ఎందరో బ్రాహ్మణుల విలువైన ఆస్తులు కాజేసీ సమాజంలో తెల్లదొరగా చలామణి అయ్యే అవకాశం ఉండేది. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. ఆ పంచాయతీ కార్యదర్శి ఎవరు,ఎక్కడపనిచేస్తున్నారు, ఏ భూమిని ఆయన రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు, ఆధార్ మార్చి, గతంలో కూడా ఏమైనా ఇలాంటివి చేశాడా, ఇతనికి సహకరించిన ఆ రెవెన్యూ అధికారులు ఎవరూ, వారు ఇతను కలిసి ఎక్కడెక్కడ భూములు దొంగ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారో అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారంతో మరో కథనంలో స్పష్టంగా పాఠకులకు, ఉన్నతాధికారులకు తెలియజేసే ప్రయత్నం చేస్తాం.




**తమకు ఫైల్ రాకుండానే రిజిస్ట్రేషన్ అయిపోయిన వెంటనే ఆటోమోటేషన్ (ఆన్‌లైన్‌లో వన్‌బి అడంగల్ ఎక్కిపోయిందని) జరిగిపోయిందని చెబుతున్న మండల రెవెన్యూ అధికారులు**

## వెనుకబడిన తరగతుల విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడతాం..



ఘనంగా సత్కరించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ గురుకులాల కార్యదర్శి మాధవీలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూఇటీవల విడుదలైన టెన్త్, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన బీసీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో టాప్ ప్లేస్ నిలిచిన బీసీ హాస్టళ్లు, ఎంజేపీ గురుకులాలు వెనుకబడిన తరగతుల విద్యార్థుల అభ్యున్నతికి తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ. 110 కోట్ల డైట్ బకాయిలను చెల్లించామన్నారు. ఎప్పటికప్పుడు డైట్, కాస్మోటిక్ బిల్లులను మంజూరు చేస్తున్నామన్నారు. ఆర్. ఓ. ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. దోమ తెరలు కూడా ఏర్పాటు చేశామన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో సాంకేతిక విద్యకు ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. సన్న బియ్యంతో బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. 6 ఎంజేపీ స్కూళ్లను కళాశాలలు గా అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు.. కొత్తగా 10 ఎంజేపీ స్కూళ్లను ఏర్పాటు చేయబోతున్నా మన్నారు. 500 కోట్లతో ఎంజేపీ స్కూళ్లకు శాశ్వత భవనాలు నిర్మించనున్నా మన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం వండి పెట్టడం కోసం కోసం వంట మనుషులను నియమించామన్నారు. త్వరలో 1291 మంది పారిశుధ్య సిబ్బందిని కూడా నియమించ బోతున్నామన్నారు. బీసీ సంక్షేమ శాఖ కాలర్ ఎగరేసేలా పనిచేసిన ఎంజేపీ, బీసీ హాస్టళ్ల అధికారులకు, ఉపాధ్యాయ సిబ్బందికి మంత్రి సవిత అభినందనలు తెలియజేసారు. ఇదే ఉత్సాహంతో రాబోయే విద్యా సంవత్సరంలో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న తమ కూటమి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గాడినపెట్టారన్నారు. నాణ్యమైన విద్యయే కాకుండా, విద్యార్థులకు వసతి, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారన్నారు. విద్యార్థులకు ఆరోగ్య, ఆహార భద్రత తో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీసీ గురుకు లాలన్నీ స్థాపించిన ఘనత తమ టీడీపీదేనని అన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర మంత్రి ఎస్. సవిత మెమోంటోలు, నగదు బహుమతులు అందజేసారు. కాగా తన తండ్రి పేరు మీద ఉన్న ఎస్ఆర్ఆర్ ట్రస్టు ద్వారా 500 స్కూల్ బ్యాగ్ లను విద్యార్థులకు మంత్రి సవిత అందజేశారు.





## విలేఖరి లక్ష్మీనారాయణకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుంది

ఎగ్గడి మల్లయ్య, మందల రమేష్, బాల పెద్దన్న, వందనం మీడియా ఆంజనేయులు, బి కే ఎస్. ఆనంద్, తిప్పన్న, శంకర్ పిడిఎస్ యు. నరేష్, ప్రభాకర్‌రాజుతదితరులు కోరారు. మంగళవారం వీరందరూ సమావేశమైపై విధంగా స్పందించారు. మనిషనాయర్‌ను, ఆమె గుండాలను వెంటనే అరెస్టు చేసి, శిక్షించాలని గత పది రోజులుగా డిమాండ్ చేస్తున్న స్థానిక పోలీసులు, ఆమెను అరెస్టు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తు న్నారని, తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసి, చేతుల దులుపుకోవాలని చూస్తున్నారని, ఈ సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తూ పెద్ద ఎత్తున ధర్నాలు ర్యాలీలు చేస్తున్నామని, ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసేందుకు, కార్యచరణ రూపొందిస్తున్నామని, దాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, న్యాయం కోసం ఉద్యమం కొనసాగించాలని బీఎస్పీ నాయకులు, దళిత, గిరిజన, ప్రజా, కుల, విద్యార్థి, విలేకరుల సంఘాలు నిర్ణయించాయని వారు తెలిపారు. పోలీసులు ఇప్పటికీ బెయిలబుల్ కేసులు మాత్రమే నమోదు చేసి కంటి తుడుపు చర్యగా ప్రవర్తిస్తు న్నారని ఆరోపించారు. దాడి సమయంలో సీసీ కెమెరాలు, నిందితుల సెల్‌ఫోన్లు, వాహనాలు సీజ్ చేయడం లేదు. ఈ నిర్లక్ష్య వైఖరిని ఎస్పీ, డీఐజీల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ప్రధాన డిమాండ్లు :దాడి ఘటనపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి. శ్రీ గీతం కాలేజీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. అనంతపురం పర్యటనలో ఉన్న మంత్రి లోకేష్‌కు వినతి పత్రం అందజేసి, విలేకరి కొత్తూరు లక్ష్మి నారాయణకు జరిగిన అన్యాయం పైతక్షణచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలని నిర్ణయించామని, ఈసమస్య అనంతపురం జిల్లాలోనిలక్షలాదిదళితుల ఆత్మ గౌరవసమస్యఅని వ్యాఖ్యానించారు. న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిం చాలని, ప్రతి ఒక్కరూ పాల్గొని లక్ష్యం సాధించాలని పిలుపునిచ్చారు.

# కిశోర బాలికల ఆరోగ్యం సమాజ భవిష్యత్తుకు బలమైన పునాది



- గోరంట్లలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోర వికాసం సమ్మర్ క్యాంప్
- బాలికలు తమ సమస్యలను నిర్భయంగా పంచుకోవాలి
- సూపర్వైజర్ నాగరాణి

**గోరంట్ల, మే 12 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని గోరంట్ల4 సచివాలయంలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో "కిశోర వికాసం" సమ్మర్ క్యాంప్ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి, మహిళా సంరక్షణ కార్యదర్శి హేమావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కిశోర బాలికల ఆరోగ్యం, భద్రత, వ్యక్తిత్వ వికాసం మరియు చట్టాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్‌లో బాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, మానసిక వికాసం, బాలల హక్కులు, భద్రత వంటి పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ కిశోర బాలికలు తమ భావాలు, అవసరాలు, సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు మరియు అధికారులతో పంచుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. రోజువారీ ఆహారంలో తృణధాన్యాలు, పప్పుదినుసులు, కూరగాయలు, పండ్లు, పాల పదార్థాలు, గుడ్లు, ఆకుకూరలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. రక్తహీనత నివారణకు పోషకాహారం కీలకమని, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని బాలికలకు సూచించారు. మహిళా సంరక్షణ అధికారి హేమావతి మాట్లాడుతూ బాలల హక్కులు, బాల్య వివాహ నిరోధక చట్టం, ఫోక్సో చట్టంతదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తమ హక్కులను తెలుసుకొని అప్రమత్తంగాఉండాలనిసూచించారు. సచివాలయం సెక్రటరీ ఖైరా బాను మాట్లాడుతూ బాలికల భద్రత,విద్య,రక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని బాలికలు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎంఎల్హెచ్‌వో శ్రీజ మాట్లాడుతూ కిశోర దశలో బాలికల్లో వచ్చే శారీరక, మానసిక మార్పులపై అవగాహన కల్పించారు. ఈ వయసులో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రీహానా, ఆశా కార్యకర్త రత్న, అంగన్వాడీ కార్యకర్తలు సువర్ణ, పద్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు



# ఆంజనేయుడి దర్శనం పొందిన గాలి సోమశేఖర్ రెడ్డి



**బళ్ళారి, మే 12, మనంప్రతినిధి :** హనుమాన్ జయంతి పురస్కరించుకొని మంగళవారం నాడు బళ్లారి సిటీ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత, గాలి సోమశేఖర్ రెడ్డి నగరంలోని బాలాంజనేయ స్వామి దేవస్థానానికి వెళ్లి దర్శనం పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడు అందరికీ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేకు మంగళహారతి తీర్థప్రసాదాలను అందజేశారు.

# భక్తి, బలం, సేవకు ప్రతీక హనుమంతుడు

- భక్తి పారవశ్యంలో మార్మోగిన "జై శ్రీరామ్" నినాదాలు
- హనుమాన్ జయంతి సందర్భంగా గోరంట్లలో భారీ బైక్ ర్యాలీ



**గోరంట్ల మే 12 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతోఘనంగానిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ సోదరుల ఆధ్వర్యంలో గుమ్మయగారిపల్లి మారమ్మ దేవాలయం నుండి పూలేరు ఆంజనేయస్వామి దేవాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని కాషాయ జెండాలతో ఊరంతా భక్తిమయ వాతావరణాన్ని సృష్టించారు. భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్, జై హనుమాన్, రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అంటూ మారుమోగిన నినాదాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. హనుమంతుడు భక్తి, బలం, ధైర్యం, వినయం, సేవాభావానికి ప్రతీకగా హిందువులు విశ్వసిస్తారు. శ్రీరాముడిపై ఆయనకున్న అపారమైన భక్తి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. ఎన్ని కష్టాలు వచ్చినా ధర్మం కోసం పోరాడాలి, గురువు మాటను గౌరవించాలి, సమాజ సేవలో ముందుండాలనే సందేశాన్ని హనుమంతుడు అందించాడని భక్తులు పేర్కొన్నారు. ఆంజనేయస్వామి అనుగ్రహంతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధైర్యం పెరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ధర్మ మార్గంలో నడవాలని పలువురు పెద్దలు సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూ సోదరులు, యువకులు, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు



# యోగాసనాలతో ఆరోగ్యం బాగా...



**ధర్మవరం అర్బన్ మే 12 మనంన్యూస్ :** ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగాసనాలు వేయడంతో ఉత్తేజంగా ఉల్లాసం ఉండడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని శ్రీ సత్యసాయి జిల్లా యోగాసన స్పోర్ట్స్అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని సాంస్కృతిక మండలిలో, యశోద కిడ్స్ స్కూల్లో, శివానగర్ లోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉచిత యోగ సమ్మర్ క్యాంపునకు విశేష స్పందన రావడం జరుగుతుందని యోగ మాస్టర్ ఈశ్వరయ్య, సాయి ప్రసాద్, రామన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెల ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈ ఉచిత యోగ సమ్మర్ క్యాంప్ ఉంటుందని, శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రభుత్వం చే సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మొట్టమొదటిసారిగా ధర్మవరంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుండి ఆరున్నర గంటల వరకు ఈ తరగతిలో ఉంటాయని తెలిపారు. మొత్తం మూడు కేంద్రాలలో 155 మంది ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ప్రాణావాయువు, యోగాసనాలు, సూర్య నమస్కారాలు శిక్షణలో భాగంగా నేర్పించడం జరుగుతుందన్నారు. కుటుంబ బంధాలు, నైతిక విలువలు, కుటుంబ విలువలు సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు అధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్ కార్యదర్శి సోలి గాల్ల వెంకటేశుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టా రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవిత బాట... ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం

– శ్రీ మేధా కళాశాల ప్రిన్సిపల్ డా. రామ్ కిరణ్ పిలుపు



**బళ్ళారి, మే, 12, మనం ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత, దీన దళితుల సంరక్షణకు నిరంతరం శ్రమించిన నాయకుడు, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ నడిచిన జీవిత బాట మనకందరికీ ఆదర్శనీయమని, శ్రీ మేధా కళాశాల ప్రిన్సిపాల్, రామ్ కిరణ్ పేర్కొన్నారు. నగరంలోని కోట ప్రాంతంలో ఉన్న శ్రీ మేధా పియు కళాశాలలో, ఇబ్రహీం పుర గ్రామానికి చెందిన చిగురు కళాబృందం, శ్రీ మేధా కళాశాల సంయుక్తంగా ఏర్పాటుచేసిన మై భారత్, ( మేరా యువభారత్ ), ఏర్పాటుచేసిన , బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమానికి, అధ్యక్షత వహించి సభను ఉద్దేశించి మాట్లాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ఎన్నో సవాళ్లను ఎదురుకోవడంతోపాటు కఠినమైన మార్గాలను అధిగమించి అంతులేని విద్యార్థులను సంపాదించి ఇతరులకు ఆదర్శంగా నిలిచాడు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణం కోసం ప్రపంచంలో పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించడంతోపాటు, మనకు ఉత్తమ రాజ్యాంగం అందించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందన్నారు. అందువల్ల నేటి యువత అంబేద్కర్ జీవిత బాటను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బండి హట్టి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు యేసయ్య మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో జన్మించిన పట్టుదల కృషితో ఉన్నత స్థానం పొందడం పాటు దేశ నాయకుడిగా ఎదిగారుఅన్నారు. ఈ సందర్భంగా తిమ్మాలాపురం జానపద కళాకారుల, హనుమయ్య బృందం క్రాంతిగీతాలనుఆలాపిచ్చివిద్యార్థులలో అవగాహన కల్పించారు. సందర్భంగా కార్యక్రమంలో మేరా యువ భారత్ కేంద్రం అమరేశ్వర్, చిగురు కళా బృందంహులిగప్ప, కళాశాల బోధన బోధన నేతరా బృందం విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధిపై కూటమి నాయకులు సమావేశం

**గాండ్లపెంట, మే 12 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు 14 పంచాయతీలు సంబంధించిన టిడీపీమాజీ సర్పంచులు, కూటమి నాయకులు,మండల కన్వీనర్ ప్రసాద్ ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అన్ని గ్రామ పంచాయతీలలో జరిగిన అభివృద్ధి పనులు గురించి, పథకాలు గురించి అలాగే అభివృద్ధి జరగవలసిన పనులు గురించి మాట్లాడి మీన్స్ బుక్ నందు నమోదు చేశారు. అభివృద్ధి జరిగిన పథకాలు, పనులు గురించి ప్రజలకు ఏ విధంగా తెలియపరచాలి అనే వాటిపై చర్చించడంజరిగినది. 1312 2026 సోమయాజులపల్లి , మలమీద పల్లి గ్రామలు నందు ఉదయం10 గంటలకు ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగునని, ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేకందికుంటవెంకటప్రసాద్ వస్తారని , రైతులు వారి సమస్యల పైన ఎమ్మెల్యే క్షుణ్ణంగా విచారించి పరిష్కరిస్తారని, ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరమైనది.



# గుడి ముందర ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వద్దంటూ గ్రామస్తుల ఆందోళన



**ధర్మవరం అర్బన్ మే 12 మనం న్యూస్ :** ధర్మవరం మండలం సుబ్బారావుపేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ముందు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, కరెంటు పోల్స్ ఏర్పాటు చేయడాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆలయంలో ఉత్సవాలు, ప్రత్యేక పూజల సమయంలో భక్తులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఎస్సీ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామస్తుడు గంగప్ప మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా ఆలయాన్ని నిర్మించి భక్తిశ్రద్ధలతోపూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల లైన్‌మెన్ కేశవ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం కరెంటు పోల్స్ నాటుతామని చెప్పారని, గుడి ముందు ఏర్పాటు చేయవద్దని కోరినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికే ఉన్న పాత ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా తొలగించాలని కోరుతున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు ఏఈ,డీఈ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయంముందుట్రాన్స్‌ఫార్మర్ఏర్పాటు చేస్తే భక్తులకు ప్రమాదం జరిగే అవకాశముందని హెచ్చరిస్తూ, వెంటనే ట్రాన్స్‌ఫార్మర్, కరెంటు పోల్స్‌ను తొలగించాలని విద్యుత్‌శాఖఅధికారులను గ్రామస్తులుడిమాండ్ చేశారు. అవసరమైతే జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా విషయం తీసుకెళ్తామని తెలిపారు.

# నేడు అమరాపురంలో శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆశీస్సులతో




**అమరాపురం,మే 12,మనంన్యూస్:** నేడు బుధవారం మండల కేంద్రమైన అమరాపురం వైఎస్ఆర్ సర్కిల్,శిర రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ రైతుసేవా కేంద్రంను ప్రారంభించనున్నట్లు సీనియర్ జర్నలిస్టు తమ్మడేపల్లి కె.సిద్దేశ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ,రెవెన్యూ శాఖల మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు,నీలకంఠాపురం దేవస్థానములు చైర్మన్ డాక్టర్ రఘువీరారెడ్డి వారి ఆశీస్సులతో నేడు బుధవారం ఉదయం 10 గంటలకు శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రం ను ప్రారంభించనున్నట్లు అయన తెలిపారు.కావున యావన్మంది రైతులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతి నిధులు, అన్ని రాజకీయపార్టీలకుచెందిననాయకులు,అభిమానులు,అన్నివర్గాల ప్రజలు, అధికారులు,అనాధికారులు,బందు మిత్రులు,శ్రేయోభిలాషులు, అధికసంఖ్యలో హాజరై ఫలతాంబూలం స్వీకరించి దీవించాల్సిందిగా సిద్దేశ్ కుమార్ కోరారు.

# హనుమాన్ శోభ యాత్రలో పాల్గొన్న తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సి సి హరి...



**సోమందేపల్లి టౌన్ మే 12 మనంన్యూస్ :** మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేకతలు కుంకుమార్చన సహస్ర కలశాభిషేకం జపతప హోమాలు జరిగాయి. మధ్యాహ్నం పెద్ద ఎత్తున వేలాదిమంది భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదానం ఏర్పాటు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన హనుమాన్ శోభ యాత్రలో మండల తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు సీసీ. హరి అతని అనుచరులు అనిల్ మనం టౌన్ విలేఖరి బోయ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,టీడీపీ మండల కన్వీనర్ నడి మిపల్లి వెంకటేష్,మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప, పూజారి శంకర,పల్లె భాస్కర్,టీడీపీ పట్టణ అధ్యక్షులు వడ్డీ సూరి,బీజేపీ కన్వీనర్ మంజునాథ్,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, మాగేచెరువు మాజీసర్పంచ్రంగేపల్లినరసింహులు,రంగేపల్లినాగరాజు,తూముకుంట బాలు, నిమ్మకాయలప్రసాద్తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. సందర్భంగా స్వామివారిఉత్సవరథయాత్రసాయంత్రంనాలుగు గంటలకు ఆంజనేయస్వామి గుడిసర్కిల్ వద్ద నుండిడియల్ రోడ్డు మార్కెట్ రోడ్డుపెద్దమ్మ గుడిసర్కిల్ మీదుగాకొనసాగింది.వేలాదిమందిభక్తులుస్వామివారి బ్రహ్మోత్సవంలో పాల్గొన్నారు.



# బీసీ కుల జనగణనను నిక్కచ్చిగా సేకరించాలి

- రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్లు ఖరారు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు

**అనంతపురం, మే 12 మనంన్యూస్ :** రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బీసీల రిజర్వేషన్ల శాతాన్ని వారి జనాభా దామాషా ప్రకారం నిర్ణయించాలని, బీసీ కుల జనగణనను నిక్కచ్చిగా సేకరించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వెనకబడిన తరగతుల ఇండిపెండెంట్ డేడికేషన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడానికి ఆటంకంగా ఉన్న 50



శాతం సీలింగును రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఎత్తివేయాలని,ఆచట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చాలని, ఆ విధంగా చట్టం తెచ్చే విధంగా కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వంపై, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తగు ఒత్తిడి తీసుకు రావాలన్నారు. అలాగే ఈ రాజకీయ రిజర్వేషన్లు ఏ,బీ,సీ,డీ,ఈలు వర్గీకరించాలని, రాష్ట్రంలో డెడికేట్ కమిషన్ ద్వారా బీసీ కులాల జనగణనను నిక్కచ్చిగా సేకరిం చాలని, బీసీల జన గణనలో భాగంగా కులాల వారి జనగణనలు కూడా సేకరించాలన్నారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, వ్యాపార, పారిశ్రామిక, సాంస్కృతిక తదితర జీవన రంగాల్లో వారి వాస్తవిక స్థితిగతులను సేకరించి, నివేదికలో పొందుపరచా లని, వారి అభివృద్ధి కోసం తగు సూచనలు చేయాలన్నారు. అదే విధంగామండల్ కమిషన్ చేసిన సిఫారసులన్నిటిని అమలు జరపాలని, బీసీల రిజర్వేషన్లు ఖరారు తరువాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శివిష్ణువర్ధన్‌గౌడ్,జిల్లాయువజన అధ్యక్షులు మనోజ్ కుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించండి

**ధర్మవరం అర్బన్ మే 12 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరం పాటు కాల వ్యవధి నడుస్తున్నప్పటికీ యువగళం పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకపోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విద్యార్థి సంఘ నాయకులు ఆరోపించారు.ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు అనంతరం విద్యార్థి యువజన సంఘాలనాయకులుమాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు దాదాపుగా 10,700 కోట్ల రూపా యలు పెం



డింగ్లో ఉన్నాయని, చదువు కున్నటువంటి విద్యార్థులు చదువును పూర్తి చేసుకొని సర్టిఫికెట్లు ఆ యొక్క కళాశాలలోనే నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మరొకవైపు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన నిరుద్యోగ భృతి లేక వందల సంఖ్యలో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొని ఉన్నది అదేవిధంగా ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారుతెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకల రాజా, పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పోతలయ్య, పిఆర్ఎస్ వై ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, పి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మొండి నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు పారదర్శక విధానం

డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్)



**అనంతపురం, కలెక్టరేట్ మే 12 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేషన్లను శాస్త్రీయంగా మరియు చట్టబద్ధంగా ఖరారు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ కట్టుబడి ఉందని డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్) పేర్కొన్నారు.అనంతపురము జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లపై అధ్యయనం మరియు వినతుల స్వీకరణపై సిపిఓ, డిపిఓ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా కోఆర్డినేటర్, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో బి.సి.ల రిజర్వేషన్ల పై అధ్యయనం కొరకు ఏర్పాటు చేయబడిన డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్) సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీస్ ) కేటాయిం చాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించడం కోసం జిల్లాల పర్యటన చేపట్టామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ పర్యటిస్తూ వినతులను స్వీకరించడం జరుగుతోందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే ఈ కమిషన్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న జనాభా గణాంకాలు, గత ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం మరియు ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నట్లు వెల్లడించారు. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల జనాభా లెక్కలు స్పష్టంగా ఉన్నప్పటికీ, వెనుకబడిన తరగతుల విషయంలో క్షేత్రస్థాయి గణాంకాలు మరియు వారి సామాజిక స్థితిగతులపై స్పష్టత అవసరమన్నారు. అధికారుల నుంచి అందుకున్న నివేదికలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. రిజర్వేషన్ల ప్రక్రియలో ప్రజల, బీసీ సంఘాల మరియు వివిధ రాజకీయ పక్షాల అభిప్రాయాలు అత్యంత కీలకమన్నారు. వివిధ జిల్లాల్లో బహిరంగ విచారణ ద్వారా అభ్యర్థనలు, సూచనలను నేరుగా స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని, గణాంకాలు మరియు వెనుక బాటుతనం ఆధారంగానే నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని స్పష్టం చేశారు.జిల్లాలో మొత్తం 7,62,462 గృహాలు ఉండగా, అందులో 99.47 శాతం యుఎఫ్ఎస్ (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) సర్వే పూర్తయిందని జిఎస్డబ్ల్యుఎస్ అధికారి తెలిపారు. ఈ సర్వే సంక్షేమ పథకాల కోసం ప్రారంభమైనప్పటికీ, ప్రస్తుతం దీని ద్వారా వెనుకబడిన తరగతుల (బీసీ ) జనాభా మరియు వారి సామాజిక-ఆర్థిక స్థితిగతుల డేటాను కూడా సేకరిస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు రెండు మూడు రోజుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి డేటా వివరాలను అందజేయాలన్నారు. ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితా తయారీకి వీలుగా, సచివాలయాల పరిధిలోని వార్డులను ఎలక్టోరల్ వార్డులతో మ్యాపింగ్ చేసే ప్రక్రియ కొనసాగుతోందని, ఈ మ్యాపింగ్ యొక్క ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని మున్సిపల్ కమిషనర్లను కమిషన్ ఆదేశించింది.గతస్థానికసంస్థల ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల వివరాలను ప్రస్తుత రిజర్వేషన్ల అమలును కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన రిపోర్టును వివరించారు.అనంతరం వివిధ సంఘాల ప్రతినిధుల నుంచి డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ వినతి పత్రాలను స్వీకరించారు. తదనంతరం డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ కి శాలువా కప్పి నంది విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిపిఓ నాగరాజునాయుడు, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా కోఆర్డినేటర్ నాసరరెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



# టాపర్‌కు టీచర్ గిఫ్ట్... విమాన ప్రయాణం..!



**చిలమత్తూరు, మే 12, మనంన్యూస్ :** గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఉన్నత లక్ష్యాలపై అవగాహన పెంచుతూ, చదువుపై మరింత ఆసక్తి కలిగించేందుకు చిలమత్తూరు మండల కేంద్రంలోని శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయిని మాధవి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.పదవ తరగతి పరీక్షల్లో స్కూల్ టాపర్‌గా నిలిచే విద్యార్థికి విమాన ప్రయాణం కల్పిస్తానని ముందుగానే ప్రకటించిన ఆమె, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి ఫలితాల్లో విద్యార్థిని సుప్రజ 589 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవడంతో, టీచర్ మాధవి విద్యార్థి సుప్రజను బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు విమాన ప్రయాణం చేయించి ప్రత్యేక అనుభూతిని అందించారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన విద్యార్థినికి ఇది జీవితంలో తొలి విమాన ప్రయాణం కావడంతో సుప్రజ ఆనందానికి అవధులు లేకపోయాయి. అనంతరం హైదరాబాద్‌లోని ప్రముఖ రామోజీ ఫిల్మ్ సిటీని సందర్శింపజేసి విద్యార్థినికి మరపురాని అనుభవాన్ని అందించారు.ఈ మొత్తం కార్యక్రమాన్ని మాధవి స్వంత ఖర్చులతో నిర్వహించడం విశేషం. ఉపాధ్యాయురాలి ఈ ప్రత్యేక ప్రోత్సాహం ఇతర విద్యార్థుల్లో కూడా చదువుపై పట్టుదల, పోటీ తత్వం పెంచిందని తల్లిదండ్రులు,

- చదివితే ఆకాశమే హద్దు అని నిరూపించిన మాధవి టీచర్
- గ్రామీణ విద్యార్థినికి తొలి ఫ్లైట్ జర్నీ
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఉపాధ్యాయిని
- చదువుతో కలలు నిజమవుతాయని చాటి చెప్పిన సంఘటన
- విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నింపే వినూత్న ప్రయోగం

స్థానికులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా టీచర్ మాధవి మాట్లాడుతూ, గ్రామీణ పిల్లల్లో అపారమైన ప్రతిభ ఉందని, సరైన ప్రోత్సాహం, ప్రేరణ లభిస్తే వారు కూడా ఉన్నత శిఖరాలు చేరుకోగలరని ఆనందం వ్యక్తం చేశారు.

# ఒకటవ డివిజన్‌లో ఘనంగా హనుమద్ జయంతి

### జనసేన నాయకులు సాయి కృష్ణ, ప్రసాద్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**అనంతపురం, మే 12 మనంన్యూస్ :** అనంతపురం ఒకటవ డివిజన్ ఏర్నాల కొట్టాల్లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం జనసేన యువ నాయకులు సాయి కృష్ణ యాదవ్, ప్రసాద్ రాయల్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. సామాజిక కార్యక్రమాలతో పాటు సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో జనసేన యువ నాయకులు పాల్గొనడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లాలప్ప, టిడిపి నాయకులు రాజేంద్ర, రాము, బోయ నాగేష్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర్ల కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి
- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్‌కు విన్నవించిన వడ్డెర నాయకులు

**అనంతపురం, మే 12 మనం న్యూస్ :** వడ్డెర కులస్తులకు రాజకీయ, సామాజికంగా తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ రాష్ట్ర డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (రిటైర్డ్ ఐఏఎస్)కు వడ్డెర సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతపురం పర్యటనకు వచ్చిన ఆయనను కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, టీడీపీ అనుబంధం టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు ఆధ్వర్యంలో వడ్డెర నాయకులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న, వడ్డే సుధాకర్‌లు



వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల జనాభా ఉన్న వడ్డెర కులస్తులకు రాజకీయంగా సరైన గుర్తింపు, ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర కులస్తులను బీసీ-ఏ నుండి ఎస్టీ జాబితాలో చేర్చాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం ఒక చోటైనా వడ్డెర అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా క్వారీలు, కంకర, మట్టి పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వడ్డెర కుటుంబాలు గత ప్రభుత్వ హయాంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలిపారు. ప్రస్తుతం టీడీపీ,జనసేనకూటమిప్రభుత్వం ఏర్పడిన తరువాత తమ సమస్యల పరిష్కారంపై ఆశలు పెరిగాయని పేర్కొన్నారు. క్వారీలలో పని చేసే వడ్డెరలకు ప్రభుత్వం 60 శాతం సబ్సిడీతో యంత్రాలు అందించాలని, ఉపాధి అవకాశాలు పెంచాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వడ్డెర కులస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# కిశోరుల సాధికారతే లక్ష్యంగా కిశోరి వికాసం



**బత్తలపల్లి మే 12 మనంన్యూస్ :** కిశోరులవికాసమే లక్ష్యంతో ముందుకెళ్ళామని ఆర్డీటీ ఎటిఎల్ వెంకటేష్ సూచించారు. మంగళవారం మండలం పరిధిలోని గంటాపురంలో కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్‌లో బాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, మానసిక వికాసం, బాలల హక్కులు, భద్రత వంటి పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కిశోర బాలికలు తమ భావాలు, అవసరాలు, సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, అధికారులతో పంచుకోవాలన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. రోజువారీ ఆహారంలో తృణధాన్యాలు, పప్పుదినుసులు, కూరగాయలు, పండ్లు, పాల పదార్థాలు, గుడ్లు, ఆకుకూరలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. రక్తహీనత నివారణకు పోషకాహారం కీలకమని, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రక్షణ చట్టం అమలు చేయాలి

### బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు విన్నవించిన బీసీ సురేష్ యాదవ్

**అనంతపురం, మే 12 మనంన్యూస్ :** రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో బీసీ డెడికేటెడ్ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలలో ఇంతవరకు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబాటుగురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అనేక సార్లు భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలుచేశామన్నారు. ప్రధానంగా బీసీ రక్షణ చట్టం అమలు,రాజధానిప్రాంతంలోబీసీలకువెయ్యి ఎకరాలభూమికేటాయింపు,బీసీ కులాల కార్పొరేషన్లకు



నిధులు, సమగ్ర కులగణన, విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభలలో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బాలరాజు, రాము నాయక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై పోలీసుల అవగాహన ర్యాలీ



**సోమందేపల్లి టౌన్ మే 12 మనంన్యూస్ :** చిన్నారుల రక్షణ మహిళల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సోమందేపల్లి పట్టణంలో పోక్సో ( పిఓసిఎస్ఓ చట్టంపై అవగాహన ర్యాలీ పోలీసులు నిర్వహించారు. ర్యాలీ సోమందేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. సుధాకర్ యాదవ్ నేతృత్వంలో నిర్వహించగా వాల్మీకి సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో మహిళలు, యువతులు మరియు వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొని, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సందేశం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగామైనర్ బాలిక యొక్క సమ్మతి చట్టపరంగా సమ్మతి కాదనిచిన్నారులపై లైంగిక వేధింపులు తీవ్రమైన నేరమనిఇలాంటి నేరాలకు కఠినమైన శిక్షలు ఉంటాయని పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలనిఅనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనిప్రజలకు తెలియజేయడమైనది.ర్యాలీ సందర్భంగా మహిళలు మరియు యువతులు చిన్నారులను కాపాడుదాం,పోక్సో చట్టంపై అవగాహన పెంపొందిద్దాం, మహిళల భద్రత సమాజ బాధ్యతఅనే నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఎస్.ఐ శ్రీ జి. సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ,పిల్లల భద్రత ప్రతి కుటుంబం మరియు సమాజం యొక్క బాధ్యత. పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి" అని తెలిపారు.ప్రజలందరూ మహిళలు, చిన్నారుల రక్షణలో భాగస్వాములు కావాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేయడం జరిగింది.



# నాగేపల్లి దగ్గర చిరుత సంచారం



**గుడిబండ మే 12 మనంన్యూస్ :** మండల పరిధిలోని నాగేపల్లి గ్రామ సమీపంలో పెట్రోల్ బంకు రోడ్డు దగ్గర సోమవారం రాత్రి రెండు గంటల సమయంలో చిరుత రోడ్డుపై వెళ్ళింది. అటుగా వెళుతున్న కారు ప్రయాణికుడు చిరుతను గమనించి శబ్దం చేయడంతో చిరుత సమీప మలబరి తోటలోకి వెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు హిరేతుర్పి రఘు తెలిపారు. మండలంలోని చిగుతుర్పిలో ఇటీవల మేకలపై దాడి చేసిన సంగతి తెలిసిందే. చిరుత గత ఆరు నెలలుగా మండలంలోని పలు ప్రాంతాల్లో సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. గత పది రోజుల క్రితం గొల్లపల్లి సమీప ప్రాంతంలో దూడపై దాడి చేసి గాయపరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని చిరుతను బంధించి ఇతర ప్రాంతాలకు తరలించడం చేయాలని మేకల కాపరులు గొర్రెల కాపరులు కోరుతున్నారు.

# మడకశిర ఆర్టీసీ డిపోలో నెలకున్న సమస్యలను పరిష్కరించాలి

– ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో డి ఎంకు వినతి



**మడకశిర,మే 12,మనంన్యూస్:** మడకశిర ఆర్టీసీ డిపోలో నెలకున్న సమస్యలని పరిష్కరించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిఎం ధర్మకీర్తిని వారు మర్యాద పూర్వకంగా కలసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ డిపోలో నెలకొన్న సమస్యలపై ఎన్నోసార్లు మెమోరాండం లు ఇచ్చినప్పటికీ కూడా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మరో మారు డిఎం డిపో సమస్యల పరిష్కారం కొరకు మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పటికైనా డిఎం స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఇదే నెల 14, 15 తేదీలలో ఎర్రబ్యాడ్జు ధరించి నిరసన కార్యక్రమం చేపడతామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మడకశిర డిపో కార్యదర్శి కరియప్ప తో పాటు పాటు రీజనల్ ఉపాధ్యక్షుడు రామకృష్ణ, డిపో చైర్మన్ ముద్దప్ప, ట్రెజరర్ బిఎస్ నాయక్ యూనియన్ నాయకులు అజీజ్ సాబ్, అబ్బాస్,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా తమ్మడేపల్లి శ్రీ ఆంజనేయస్వామి జయంతోత్సవం



**అమరాపురం,మే 12,మనంన్యూస్:** అమరాపురం మండలం, పంచాయతీకేంద్రమైన తమ్మడేపల్లి గ్రామంలో వెలసిన కుంచిటి వక్కలిగా బసలేనవరు గోత్రంనకు సంబందించిన కట్టేమనే శ్రీ ఆంజనేయస్వామివారిజయం తోత్సవంను మంగళవారం కన్నుల పండువగా నిర్వహించారు.ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి ప్రత్యేక అలంకరణచేసి, నైవేద్యం సమర్పించి,మహా మంగళహారతి తీర్థ ప్రసాదం వితరణ చేసారు.హనుమ జయంతి సందర్బంగా గ్రామ మహిళలతో పాటు ఇతరాత్ర గ్రామాల నుంచి మహిళలు భక్తి శ్రద్దలతో హారతులతో ఊరేగిస్వామి వారికి సమర్పించి తమ మొక్కు బడి తీర్చుకున్నారు.సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తిని మేళాతాళాతో వెండి పల్లకిలో కూర్చుండా బెట్టి భారీ ఎత్తున డిజె సౌండ్ భక్తి పాటలతో ఊరేగింపు అంగరంగా అత్యంతవైభవంగా నిర్వహించారు.దాతలసహాయసహకారాలతో భక్తులకుఅన్న ప్రసాదంచేపట్టారు. ఈకార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాకుండా కర్నాటకలోని వివిధప్రాంతాలనుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమజ్జయంతి

**అనంతపురం, మే 12 మనంన్యూస్** : అనంతపురం నగరంలోని వెంకట్ రెడ్డి కాలనీలోవెలసిన వీరాంజనేయస్వామి దేవులయంలో ఘనంగా హనుమద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బోయ వీరాంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పంచామృతాభిషేకం చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భవాని రవికుమార్, రంగా మెడికల్స్ రంగా ప్రదీప్, నగేష్ లు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోయ శ్రీనివాసులు, మహబూబ్ బాషా, పూల సురేష్, శివాజీ, శంకర, తేజ, మహేష్ ఆదిత్య, రాజేష్, సాయి, నౌషద్, నందు, వెంకట్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

# కరవు రైతుల పాలిట కల్పతరువులు ఈ ట్రాన్స్మిషన్ టవర్లు

## అనంతలో సూర్యుడి సౌరభం.. పవన ప్రతాపం



**అనంతపురం. మే 12 మనంన్యూస్ ప్రతినిధి :** ఆధునిక కాలంలో రోజురోజుకు విద్యుత్ వినియోగం అధికమవుతుంది. ప్రతిదీ విద్యుత్ శక్తితోనే నడుస్తోంది. కాలుష్య నివారణలో భాగంగా పెట్రోల్, డీజిల్ కనుమరుగు కానుంది. దీంతో వాహన రంగం పూర్తిగా విద్యుత్ శక్తి మీదనే ఆధార పడుతుంది. ఎలక్ట్రికల్ వాహనాలు బస్సులు, కార్లు ఆఖరుకు ఎలక్ట్రికల్ రైళ్లకు సైతం విద్యుత్తు ఇంధనంగా మారింది. దీనికి తోడు పరిశ్రమలు, ఆసుపత్రులు, ప్రభుత్వ,ప్రైవేటు రంగ కార్యాలయాలతో పాటు మనిషి మనుగడకు విద్యుత్ అత్యవసరమైంది. భవిష్యత్తులో వినియోగం మరింత తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉంది. ఈ క్లిష్ట పరిస్థితులను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ముందు చూపుతో సరికొత్త ప్రణాళికను రూపొందించింది.ప్రపంచ దేశాల్లో భారత్ ఓ వెలుగు వెలగాలి.. అందుకు ప్రస్తుతం జల, థర్మల్ తో ఉత్పత్తి అవుతున్న విద్యుత్ సరిపోదు. సూర్యుడి సౌర శక్తిని ఒడిసి పట్టుకోవాలి... పవన ప్రతాపంతో విద్యుత్ శక్తిని తయారు చేయాలి... ఉత్పత్తి చేసిన సౌర, పవన విద్యుత్తును సబ్ స్టేషన్ లలో నిల్వ ఉంచాలి. అక్కడి నుంచి దేశం నలుమూలకు విద్యుత్తును సరఫరా చేయాలి... అందుకు ట్రాన్స్మిషన్ లైన్లను ఏర్పాటు చేయాలని కేంద్రం సంకల్పించింది. అపోహాలు వీడి ట్రాన్స్మిషన్ల ఏర్పాటుకు భూములివ్వండి... ట్రాన్స్మిషన్ ఏర్పాటుకు రైతులు, భూ యజమానులు తమ భూమిలో కొంత భాగం లీజుకు, లేదా అద్దెకు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ట్రాన్స్మిషన్ ఏర్పాటు చేస్తే తమ భూమిలో పంటలు పండవన్న అపోహ రైతుల్లో నెలకొంది. వాస్తవానికి ఇది అపోహ మాత్రమే.ట్రాన్స్మిషన్ తో భూమికి, పంటలకు ఎటువంటి నష్టం కలుగదు. ట్రాన్స్మిషన్ కు కేటాయించిన స్థలంలో కాకుండా మిగిలిన భూమిలో ఎటువంటి పంటలైన పండించు కోవచ్చు. ట్రాన్స్మిషన్ కు యిచ్చిన స్థలానికి అద్దె కూడా వస్తుంది.ఇది రైతుకు అదనపు ఆదాయంగా ఉంటుంది. కనుక రైతులు అపోహాలు వీడి పంటలు పండించుకోవడమే కాక ట్రాన్స్మిషన్ కు యిచ్చిన స్థలానికి లీజు మొత్తం, లేదా అద్దె రూపంలో అదనపు ఆదాయం పొందవచ్చు. ఇదిలా ఉండగా వన్ పవర్ గ్రిడ్ అన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్ పచ్చ జెండా ఊపింది. గ్రీన్ ఎనర్జీ పవర్ ప్రాజెక్టుకు పెద్దపీట వేసింది. దీంతో నిత్యం కరువుతో విలవిలలాడుతున్న రాయలసీమ జిల్లాల్లో కొత్త, కొత్త ప్రాజెక్టులు పుట్టుకొస్తున్నాయి. ఇప్పటికే కర్నూలు జిల్లాలో ఆలూరు, పత్తికొండ, అనంతపురం జిల్లాలో ఉరవకొండ, రాయదుర్గం, కడప జిల్లాలో పులివెందుల, కమలాపురం లతో పాటు కర్ణాటక రాష్ట్రం విజయనగర, దావణ గేరి, చిత్రదుర్గ జిల్లాల్లో సైతం పెద్ద పెద్ద ప్రాజెక్టు లు వస్తున్నాయి. జాతీయ రహదారుల తరహాలో ట్రాన్స్మిషన్ కారిడార్ ను ప్రభుత్వం రూపొందించింది.వాటిని శరవేగంగా పూర్తీ చేయించేందుకు ప్రణాళికలు తయారు చేసి యుద్ధప్రాతిపదికన సోలార్, విండ్ పవర్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ ను ట్రాన్స్మిషన్ల ద్వారా సబ్ స్టేషన్లకు సరఫరా చేసే దిశగా అడుగులు వేస్తోంది.కరవు ప్రాంతాలైన అనంతపురం జిల్లాలోని ఉరవకొండ, రాయదుర్గం, కర్నూల్ జిల్లాలోని పత్తికొండ, ఆలూరు, కడప జిల్లాలోని పులివెందుల, కమలాపురం,కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ, విజయనగర, దావణగెరె జిల్లాలతో పాటు పలు ప్రాంతాలలో త్వరగా ప్రాజెక్టులనుపూర్తీచేసేందుకుసిద్ధమైంది.ఈ ప్రాజెక్టులు కరవు రైతులకు ఉపాధి పనులు కల్పిస్తున్నాయి.దీనికి తోడు నిరుద్యోగులకు ఉద్యోగ, అవకాశాలు కల్పిస్తున్నాయి.సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టు లతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.ఈ విద్యుత్ పలురకాలపరిశ్రమలకు, వ్యవసా యానికి, వాణిజ్య రంగానికి ఉపయోగపడుతోంది. ముఖ్యంగా విద్యుత్ లోవోల్టేజి సమస్యను పరిష్కరిస్తుంది.ప్రపంచ వ్యాప్తంగా సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తికి డిమాండ్ పెరుగుతుండడంతో దానికి అధిక ప్రోత్సాహం లభిస్తోంది.ఇప్పటికే 50 శాతం వరకూ విద్యుత్ ను సోలార్, విండ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి జరుగుతోంది.ఇలాంటి ప్రాజెక్టులు,ట్రాన్స్మిషన్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.దీనితో రాయ లసీమతో పాటు కర్ణాటక రాష్ట్రంలో కూడా అనేక ప్రాంతాలలో ప్రాజెక్టులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ యిచ్చింది.ఈ ప్రాజెక్టులు విస్తృతంగా ఏర్పాటైతే సోలార్, విండ్ శోభగులు మన ప్రాంతాల రూపురేఖలు మార్చనున్నాయి.



# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**బత్తలపల్లి, మే 12 మనంన్యూస్:** మండలంపరిధిలోని పోట్లమర్రి గ్రామంలో ఉన్న ప్రముఖ ఆలయంలో హనుమాన్ జయంతివేడుకలు ఘనంగా నిర్వ హిం చారు. మంగళవారం తెల్ల వారు జామున పురోహితులు కోమం దూరి మారుతిస్వామి, కొమండూరి రమేష్‌స్వామి ,కొమండూరి సాయి స్వామిలుస్వామివారి విగ్రహానికి జలా భిషేకంపాలా భిషేకం నిర్వహించి, అనం తరం పుష్పాలతో స్వామి వారి మూలవిరాట్ ను అలంకరించారు. అభిషేకాలు చేసిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. జిల్లా నలు మూలల నుంచి భారీగా భక్తులు పాల్గొని స్వామివారి మొక్కలు తీర్చుకున్నారు.



# పామిడిలో వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం

## వీరాంజనేయులు కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరు



**అనంతపురం మే 12 మనంన్యూస్ ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లా పామిడికి విచ్చేశారు. పామిడిలో జరిగిన వైసిపి నేత వీరాంజనేయులు కుమార్తె నిఖిత, ఆదోని ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుడు చైతన్య మిత్ర ల వివాహ రిసెప్షన్ కు హాజరయ్యారు. నూతన వధూ వరులను ఆశీర్వదించి అధిత్యాన్ని స్వీకరించారు. కాగా వై.ఎస్.జగన్ ఉదయం 9.30గంటలకు బెంగళూరులో బయలుదేరి జక్కురు విమానాశ్రయానికి చేరుకొని ప్రత్యేక హెలికాప్టర్‌లో 11.20 గంటలకు పామిడి చేరుకున్నారు.పామిడిలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ లో వై. ఎస్. జగన్ హెలికాప్టర్ దిగగానే అభిమానుల ఈలలు, కేకలతో ఆ ప్రాంగణం అంతా దద్దరిల్లింది.హెలిపాడ్‌లో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలవైసిపిఅధ్యక్షులుఅనంత వెంకటరామిరెడ్డి, ఉషశ్రీ చరణ్,మాజీ మంత్రి సాకే శైలజానాథ్, వైసిపి బీసీ నేత రమేష్ గౌడ్, తదితర నాయకులు వై. ఎస్. జగన్ కు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి ఆయన కారులో పామిడి పట్టణం లోని ఏ.డి.సి. సి. బ్యాంకు మాజీ ఛైర్మెన్ వీరాంజనేయులు ఇంటికి చేరుకున్నారు.కేవలం అరగంట పాటు వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్నారు. తదుపరి రోడ్డుమార్గాన తిరిగి హెలిపాడ్‌కు చేరుకొని హెలికాప్టర్‌లో బెంగళూరు బయలుదేరి వెళ్లారు.









## వైభవంగా హనుమజ్జయంతి శోభాయాత్ర



**హిందూపురం (మనం న్యూస్) మే 12:** హిందూ సురక్షా సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం పుర వీధుల గుండా శోభాయాత్ర చేయడం జరిగింది.బైక్ ర్యాలి చేపట్టారు. వైశాఖ బహుళ దశమి నాడు శ్రీ హనుమజ్జయంతి ఘనంగా జరుపుకున్నారు.హిందు సురక్షా సేవా సమితి హిందుపురం శాఖ ఆధ్వర్యంలో హనుమన్ శోభాయాత్ర సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం నుండి ప్రారంభమై వాల్మికి సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్, (చిన్నమార్కెట్), శ్రీపేట వెంకటేశ్వరస్వామి దేవస్థానం, (మెయిన్ బజార్), గాంధి సర్కిల్, (5 లాంతర్లు), అంబేద్కర్ సర్కిల్, ఆర్.టి.సి. బస్టాండ్, తెలుగు తల్లి సర్కిల్ మీదుగా చౌడేశ్వరి కాలనిలో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వద్ద వరకు కొనసాగింది. చౌడేశ్వరి కాలనిలో వెలసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో అన్నప్రసాదం (భోజన వసతి) కల్పించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా డీఎస్పీ కేవి మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు.



## ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరైన వైసీపీ మహిళా నేత చంద్రగిరి రాధా యాదవ్



**గుత్తి , మే 12:( మనం న్యూస్ ):** పామిడి పట్టణంలో నిర్వహించిన ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుడు చైతన్య మిత్ర, పామిడి వీరా, కుమార్తె లిఖిత వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పామిడి వీరా,ఇంటి సమీపంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వై . స్ . జగన్ మోహన్ రెడ్డి హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట అనంతపురం జిల్లా వైసీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు, గుత్తి మండలానికి చెందిన చంద్రగిరి రాధా యాదవ్ కూడా పాల్గొన్నారు.చంద్రగిరి రాధా యాదవ్ నూతన దంపతులు లిఖిత, చైతన్య మిత్రలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కదిరి రూరల్ మే 12 మనం న్యూస్:** కదిరి నియోజకవర్గం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే తాడిపత్రి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు అత్తర్ చాంద్ బాషా జన్మదిన వేడుకలు ఆయన నివాస గృహంలో వైసిపి నాయకులు కార్యకర్తలు మంగళవారంఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుక సందర్భంగా వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆయన నివాస గృహంలో కార్యకర్తలు నాయకులు ఆయనకు కలిసి పూలమాలలు వేసి శాలువా కప్పి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాయదుర్గం ఎన్నికల పరిశీలకులు డా. బత్తల హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్ ఖాతిబ్ షబ్బీర్ అడ్వకేట్ అబూబకర్, కాంట్రాక్టర్ బాబా వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్. ఖలందర్ యేసు జకీర్ నాయుడు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగవైకల్యం కాదు... ఆత్మవిశ్వాసమే అసలైన శక్తి

**-ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌పై త్రివర్ణ పతాకం ఎగురవేసిన తనకల్లు విద్యార్థి**
**-పట్టుదల ఉంటే శిఖరాలు కూడా వంగాల్సిందే...జిల్లాకే గర్వకారణమైన పసర ప్రసాద్**
**-యువతకు ఆదర్శంగా నిలిచిన దివ్యాంగ విద్యార్థి**
**- దివ్యాంగ విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**



**పుట్టపర్తి, మే 12 మనం న్యూస్:** అంగవైకల్యం అనేది మనసుకు అడ్డంకి కాదని తన పట్టుదల, ఆత్మవిశ్వాసంతో నిరూపించిన శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలానికి చెందిన విద్యార్థి పసర ప్రసాద్‌ను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. నేపాల్‌లోని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరమైన మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించిన ప్రసాద్, సముద్ర మట్టానికి సుమారు 5364 మీటర్ల ఎత్తులో భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా అరుదైన ఘనత సాధించారు. శారీరక అంగవైకల్యాన్ని అధిగమిస్తూ ఇంతటి సాహసయాత్రను విజయవంతంగా పూర్తి చేయడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పసర ప్రసాద్ సాధించిన విజయం కేవలం ఒక వ్యక్తిగత విజయమే కాదు... ఇది జిల్లాకే గర్వకారణం. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు ఎదురైనా వెనుకడుగు వేయకుండా లక్ష్యసాధన కోసం కృషి చేస్తే అసాధ్యమేమీ లేదని ప్రసాద్ నిరూపించాడు. యువత అతడిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రసాద్ సాధించిన ఘనతతో జిల్లాకు మంచి గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.కుటుంబ సభ్యులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రసాద్‌ను అభినందిస్తూ అతని పట్టుదల ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## గుంతకల్‌లో అక్రమ విద్యా ఫ్లెక్సీలపై చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యూ

**గుత్తి , మే 12 : ( మనం న్యూస్ ):** గుంతకల్ పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ విద్యాసంస్థలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని, ముందస్తు అడ్మిషన్ల పేరుతో ప్రచారం నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది.ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం రెవెన్యూ




ఆఫీసర్ జయరాం కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నియోజకవర్గ కార్యదర్శి వి. వినోద్ మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నాయని ఆరోపించారు. “మా స్కూల్లోనే ఎక్కువ మార్కులు వచ్చాయి”, “మా విద్యార్థులే టాపర్లు” అంటూ తల్లిదండ్రులను ఆకర్షించేలా ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థులను అడ్మిషన్ల పేరుతో మోసం చేస్తున్నారని విమర్శించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపడంతో పాటు, హాల్ టికెట్లు ఇచ్చే సమయంలో కూడా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి. రాజేష్, పట్టణ నాయకులు సాయి, ప్రభాస్, కమల్, అరవింద్, రోహిత్, గౌతమ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కూరగాయల మార్కెట్ లో భద్రతా సిబ్బందిని ఏర్పాటు

**హిందూపురం (మనం న్యూస్) మే 12:** హిందూపురం పట్టణ నూతన కూరగాయల మార్కెట్లో వ్యాపారులు, వినియోగదారులు మరియు రైతులు సురక్షిత వాతావరణంలో తమ కార్యకలాపాలు నిర్వహించేందుకు భద్రతా సిబ్బందిని (సెక్యూరిటీ గార్డులను) ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మార్కెట్ పరిసరాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండటానికి, రద్దీ నియంత్రణ, రాత్రి వేళల భద్రత మరియు ప్రజల సౌకర్యార్థం ఈ చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.అలాగే మార్కెట్ ఆవరణలో 12 సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వ్యాపారులు ప్రజలు మున్సిపాలిటీకి సహకరించి మార్కెట్లో పరిశుభ్రత, క్రమశిక్షణ పాటించాలని కమిషనర్ కోరారు.



## నీట్ పరీక్షా లీకేజ్‌పై కేంద్ర ప్రభుత్వంపై ఎన్. గోవిందు నాయక్ తీవ్ర విమర్శలు

**– కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్.. (న్ ఏ టీ )ఏజెన్సీని రద్దు చేయాలంటూ హెచ్చరిక**



**గుత్తి , మే 12:( మనం న్యూస్ ):** దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజ్ ఘటనపై వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎన్. గోవిందు నాయక్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నీట్ పరీక్ష లీకేజ్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మందికి పైగా విద్యార్థులు ఎంతో కష్టపడి నీట్ ప్రవేశ పరీక్షకు సిద్ధమై పరీక్ష రాశారని తెలిపారు. అయితే పరీక్ష పేపర్ లీకేజ్ కావడంతో పరీక్షను రద్దు చేయడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు పేద మధ్యతరగతి విద్యార్థులు రెండేళ్ల పాటు తీవ్రంగా శ్రమించి పరీక్షలకు సిద్ధమైతే, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి ఆశలు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ జిల్లాల నుంచి పరీక్షా కేంద్రాలకు వెళ్లి పరీక్ష రాసిన విద్యార్థుల సమయం, శ్రమ, డబ్బు అన్నీ వృథా అయ్యాయని పేర్కొన్నారు. గత సంవత్సరంలో కూడా హర్యానా, బీహార్ రాష్ట్రాల్లో నీట్ పేపర్ లీకేజ్ జరిగిన ఘటనలను గుర్తు చేసిన ఆయన, ఈసారి కూడా అదే తరహాలో డబ్బులకు ప్రశ్నాపత్రాలు అమ్ముతున్నారని ఆరోపించారు. బాగా చదివి మెడికల్ సీటు సాధించాలని కలలు కంటున్న విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం నాశనం చేస్తోందని మండిపడ్డారు. కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం న్ ఏ టీ ఏజెన్సీ ద్వారా నీట్ పరీక్షలు నిర్వహిస్తోందని, ఇప్పటికే రెండుసార్లు పేపర్ లీకేజ్ జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. గతంలో రాష్ట్రాల వారీగా పరీక్షలు నిర్వహించిన సమయంలో ఇలాంటి లీకేజీలు జరగలేదని గుర్తు చేశారు. నీట్ పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైన న్ ఏ టీ ఏజెన్సీని తక్షణమే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## హెచ్.పి.వి. వ్యాక్సిన్ ను ప్రోచ్ఛహించండి : డా. కీరణ్మయి రెడ్డి



**హిందూపురం (మనం న్యూస్) మే 12:** ఫిబ్రవరి 28 వతేదీన జాతీయ కార్యక్రమంగా ప్రధానమంత్రి ప్రారంభించిన గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నిరోధించే ఉచిత హెచ్.పి.వి. టీకాను ప్రజలందరూ తమ 14 ఏళ్ళ పైబడి15 సంవత్సరాల లోపు బాలికలకు తప్పనిసరిగా వేయించాలని లక్ష్మీపురం, ఇందిరానగర్, ఆరోగ్యకేంద్రాల ఇంచార్జ్ వైద్యధికారిణి డా. కీరణ్మయి రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ద్వారా సంభవించే మరణాల్లో 25శాతం మనదేశంలోనే జరుగుతున్నాయని, ప్రపంచ వ్యాప్తంగా జరిగే మరణాల్లో అయిదుగురు మహిళల్లో ఒకరు భారతీయులని, సంవత్సరానికి సుమారు యనభైవేల మరణాలు సంభవిస్తున్నాయని వివరిస్తూ ఈ హెచ్.పి.వి. వ్యాకసిన్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తోబాటు ఇతర గొంతు క్యాన్సర్లు జననేంద్రియ సమస్యలను నివారించడంలో కూడా తోడ్పడుతుందని ఈ వ్యాక్సిన్ పూర్తిగా ఉచితమని బయటి మార్కెట్ లో దీని ధర సుమారు నాలుగు వేల రూపాయలవరకు ఉంటుందని ఆమె తెలియజేస్తూ రహ్మత్ పురం, సిపిఐ కాలని, సడ్లపల్లి వార్డులలో పురోగతి తక్కువ ఉన్నందున తమ పిల్లలకు వ్యాక్సిన్ పొందుటలో తల్లితండ్రులు చొరవ చూపాలన్నారు కావున తల్లితండ్రులు ఇతర అపోహలు వీడి తమ పదనాలుగేళ్ల వయసు బాలికలందరికి విధిగా, భాధ్యతగా వ్యాక్సిన్ పొందుటకు సహకరించాలని, ఇతర వివరాలకు ఆరోగ్య కేంద్రాలలో కాని మా క్షేత్రస్థాయిసిబ్బందిఆశా,ఆరోగ్య కార్యకర్తలనుగాని సంప్రదించ గలరని డాక్టర్ కిరణ్మయి రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

## హనుమాన్ శోభయాత్ర సందర్భంగా అల్పాహారం ఏర్పాటు





**హిందూపురం (మనం న్యూస్) మే12:** హిందూపురం పట్టణంలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా భక్తులకు సేవలందిస్తూ సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని సుగూరు ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని నవీన్ నిచ్చల్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శోభాయాత్రకు హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అల్పాహారం, తాగునీటి సదుపాయాలు కల్పించారు. ఉదయం నుంచే ట్రస్ట్ సభ్యులు, యువకులు సేవా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు సేవలందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... హనుమాన్ జయంతి ఉత్సవాలు, శోభాయాత్రలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని, భక్తులకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు, భక్తులు అభినందించారు. హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు “జై శ్రీరామ్”, “జై హనుమాన్” నినాదాలతో ప్రాంతమంతా భక్తిమయ వాతావరణాన్ని సృష్టించారు.

## చంద్రబాబు హయాంలోనే ముస్లింల అభివృద్ధి



### ఆవో ఉర్దూ సీఖే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మే12 మనంన్యూస్:** కదిరి పట్టణంలోని గర్ల్ హైస్కూల్ ఎదురుగా ఉన్న తాయి గ్రాండ్ నందు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో, ఉర్దూ భాష అభివృద్ధి లక్ష్యంగా, అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూఖ్ షబ్లీ సారథ్యంలో “ఉచిత కోచింగ్ క్యాంప్ -- ఆవో ఉర్దూ సీఖే” కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ::-రాష్ట్రంలో ముస్లింల అభివృద్ధి చెందాలంటే ఒక కూటమి ప్రభుత్వముతోనే సాధ్యమని అందుకు అనుగుణంగా రాష్ట్రంలో ఉర్దూ బాషా మరియు కదిరిలో పాలెటెక్నిక్ పాఠశాల ఎర్పాటు చేయాలని ఉర్దూ టీచర్స్ విన్నపాన్ని స్వీకరించి ఏర్పాటు చేస్తామని హామీ ఎమ్మెల్యే ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో చంద్రబాబు హయాంలోనే పేద ముస్లింలకు దూల్హన్ పథకం తెచ్చి 50వేల రూపాయలు అందించారాని, వైసీపీ ప్రభుత్వం రాగానే కండిషన్లు పెట్టి ఆ పథకాన్ని నిర్వీర్యం చేసారని, మొదట ఉర్దూ డి ఎస్సి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హయాంలోనే ప్రవేశపెట్టారని, ఆ ప్రతిపలాలు ద్వారానే విద్యార్థులకు అకాడమీ చదువులు చదివి మంచి ఉద్యోగాలు వస్తున్నాయి అని, ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ వైస్ చైర్మన్ పటాన్ ఖాదర్ ఖాన్, అకాడమీ డైరెక్టర్ మహబూబ్ భాష,ఉర్దూ భాష పండితులు,టీడీపి నాయకులు పర్వీన్ భాను, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి, బావుదిన్, సిమ్స్ హాస్పిటల్ ఎండి నిస్సార్ యాసిన్ ఖాన్,మాబుసాబ్, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం, పర్యటనను జయప్రదం చేయండి..

### - టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్



**కదిరి రూరల్ మే 12 మనం న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 14,15 తేదీ న బుధ, గురువారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి నందు యుద్ధ విమాన, హెలికాప్టర్ ల పరికరాల తయారీ సంస్థ ఏర్పాటు కోసం, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఈ కార్యక్రమంలో కూటమి నాయకులందరూ పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ తెలిపారు.. ఈ కార్యక్రమానికి జిల్లాలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ తెలిపారు. 14 తేదీన బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టపర్తి కేంద్రానికి ఒక్కరోజు ముందుగా వస్తారని అన్నారు. పుట్టపర్తి నుండి కొత్తచెరువు, ధర్మవరం మీదుగా బత్తలపల్లి లో ఉన్న ఆర్డిటి ఆసుపత్రికి సందర్శిస్తారు అన్నారు, అనంతరం అనంతపురంజిల్లా కేంద్రానికి చేరుకొని అక్కడ కార్యకర్త లతో ఏర్పాటుచేసినసమావేశంలో పాల్గొని రాత్రికి అక్కడే బస చేస్తా అన్నారు. గురువారం పుట్టపర్తి విమానాశ్రయం సమీపంలో కేంద్ర రక్షణ శాఖ ఆధ్వర్యంలో లక్ష కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేస్తున్నయుద్ధ విమానాల , హెలి క్యాప్టర్లు, యంత్రాల తయారీ పరిశ్రమ కోసం భూమి పూజా కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు ,కేంద్ర రక్షణ శాఖ మంత్ర రాజ్ నాథ్ సింగ్ , కేంద్ర విమాన యానా శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు డి ఆర్ డి ఓ అధికారులు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ జిల్లాలోని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ , ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ టిడిపి జిల్లా అధ్యక్షుడు, మడకశిర ఎమ్మెల్యే మీా రాజు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి మాజీ మంత్రి పల్లె రఘు నాథ రెడ్డి , ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత గారు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారతి ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ . టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.

### పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి నియోజకవర్గం అన్ని రకాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు .నియోజకవర్గ అభివృద్ధి కోసం అసెంబ్లీ సమావేశాలలో ప్రతిరోజు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ దృష్టికి తీసుకెళుతున్నారు. నియోజకవర్గంలోని అమడగూరూ మండలంలో రిలయన్స్ ఆధ్వర్యంలో మెగా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని 193 చెరువులకు నీరు నింపేందుకు కూడా పాటుపడుతున్నారని అన్నారు. అభివృద్ధి కోసం విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిరెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మన ఊరు-మన జెండా కార్యక్రమంలో భాగంగా విట్లంపల్లి లో ఎగిరిన కమలం



**కళ్యాణదుర్గం టౌన్ మే 12 మనం న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ పిలుపు మేరకు, రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ‘మన ఊరు - మన జెండా’ కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గం రూరల్ మండలం విట్లంపల్లి గ్రామం లో నాయకులు సుధాకర్ మరియు కురుబ ముక్కణ్ణ ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన జెండా కట్టపై భారతీయ జనతా పార్టీ పతాకాన్ని నేతలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు శ్రీ కొనకొండ్ల రాజేష్ మరియు రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసరావు హాజరై కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ 2014 ముందు దేశం వెనుకబడి ఉంటే.. నేడు నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచానికే విశ్వగురువుగా మారుతోంది. పేదవాడి సొంతింటి కల నుండి, గడప గడపకూ గ్యాస్, నీరు, ఉచిత వైద్యం అందించిన ఘనత బీజేపీది. మోదీ గ్యారెంటీ అంటే అది పేదవాడి భవిష్యత్తుకు భరోసా!” ఈ రోజు విట్లంపల్లి గ్రామంలో ఎగిరింది కేవలం ఒక పతాకం కాదు, ఇది రాబోయే మార్పుకు సంకేతం. గ్రామ గ్రామాన కమల వికాసం జరగాలి. మన ఊరు బాగుండాలన్నా.. మన రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. అది డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే సాధ్యం అని ఉద్ఘాటించారు. రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మన జెండా ఎక్కడైతే రెపరెపలా డుతుందో.. అక్కడ బీజేపీ బలంగా ఉన్నట్లు లెక్క. బూత్ మేనేజ్‌మెంట్ ద్వారా ప్రతి ఓటరును కలిసి, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడమే మన ప్రధాన లక్ష్యం. అందుకు ప్రతి బీజేపీ కార్యకర్త కృషి చేసి బిజెపి బలోపేతానికి పాటుపడాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కే ఆదినారాయణ ఉపాధ్యక్షులు దేవరాజు ాx= జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు దామోదర్ , అసెంబ్లీ కో కన్వీనర్ కే గంగాధర్ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి పి ఆంజనేయులు, సీనియర్ నాయకులు చక్క సుబ్రమణ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, మాజీ మండల అధ్యక్షుడు సుధాకర్, కురుబ ముక్కణ్ణ బ్రాహ్మసముద్రం మండల అధ్యక్షుడు పోతన్న, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తలారి కిష్టప్ప,మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా, బండి సుధ , కురుబ సోమశేఖర్, మండల ఉపాధ్యక్షులు వేణు మరియు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

## నాయీ బ్రాహ్మణులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 40 శాతం రిజర్వేషన్ కోటా పెంచాలి





**శింగనమల మే 12 మనంన్యూస్:** ఆంధ్ర ప్రదేశ్లో బీసీల జనాభా 50% పైగా ఉంది. జనాభా ప్రకారం బి.సిలకు 40% రిజర్వేషన్ కల్పించాలని ఎపి నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ అన్నారు.డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐ.ఏ.ఎస్., (రిటైర్డ్) కి వినతి పత్రం అందజేసిన ఎపి నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో బీసీలు కేవలం ఓటర్లుగానే కాకుండా, నిర్ణయాధికారులుగా ఎదగడానికి రిజర్వేషన్ పెంపు అవసరం. బీసీల్లో అత్యంత వెనుకబడిన వర్గంగా (దీజ-ూా) ఉన్న నాయీ బ్రాహ్మణులకు ఈ 40 శాతం కోటాలో జనాభా దామాషా ప్రకారం ప్రత్యేక సబ్-కోటా లేదా ప్రథమ ప్రాధాన్యత కల్పించాలి. లక్షలాది మంది జనాభా ఉన్నప్పటికీ, దశాబ్దాలుగా చట్టసభల్లో మరియు స్థానిక సంస్థల్లో నాయీ బ్రాహ్మణులకు కనీస ప్రాతినిధ్యం లేదు. ఈ రాజకీయ అంటరానితనాన్ని రూపుమాపడానికి రిజర్వ్ సీట్లలో ఈ వర్గానికి కచ్చితమైన అవకాశాలు ఇవ్వాలి. కేవలం వార్డు మెంబర్లుగానే కాకుండా సర్పంచ్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, జడ్పీ చైర్మన్ల వంటి అత్యున్నత స్థానిక పదవులను నాయీ బ్రాహ్మణ సామాజికవర్గానికి రిజర్వ్ చేయాలి. రాష్ట్రంలో శాస్త్రీయంగా కుల గణన పూర్తి చేసి, నాయీ బ్రాహ్మణుల వాస్తవ జనాభా లెక్కలను బహిర్గతం చేయాలి. ఆ సంఖ్యకు అనుగుణంగా ఏయే మండలాల్లో, మున్సిపాలిటీల్లో వారికి సీట్లు కేటాయించాలో బీసీ డెడికేటెడ్ కమిషన్ ద్వారా స్పష్టమైన మ్యాపింగ్ చేయాలి. ప్రభుత్వం కేవలం హామీలకు పరిమితం కాకుండా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే నాటికే ఈ 40% బీసీ రిజర్వేషన్ల పెంపును మరియు నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యతనిచ్చే విధానాన్ని అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధం చేయాలి.స్థానిక సంస్థల్లో మైనార్టీల కేటాయించిన విధంగా మండల పరిషత్ జిల్లా పరిషత్ నందు కోఆప్షన్ సభ్యులుగా నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలన్నారు.




## జిల్లా పరిపాలనలో కీలక బాధ్యతలు చేపట్టిన నూతన డీఆర్వో కొండయ్య

**-కలెక్టర్, జేసీలను మర్యాదపూర్వకంగా కలిసిన డీఆర్వో**
**-ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం..**
**సంక్షేమ పథకాల అమలులో సమన్వయంతో ముందుకు సాగుతాం -డీఆర్వో కొండయ్య**



**పుట్టపర్తి, మే 12 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా నూతన జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)గా కొండయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్వో కొండయ్య మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానన్నారు. జిల్లా పరిపాలనలో ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన డీఆర్వో కొండయ్యకు పలువురు రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీట్ పరీక్షలు యధావిధిగా కొనసాగించాలి

**పేపర్ లీకేజీ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.. బి రాంప్రసాద్ నాయక్**



**కదిరి రూరల్ మే 12 మనంన్యూస్:** నీట్ పరీక్షను యధావిధిగా కొనసాగించి పేపర్ లీకేజీ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న కేంద్ర ప్రభుత్వం ఎన్ టి ఏజెన్సీ ని తక్షణమే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా మే 3 తేదీన జరిగినటువంటి నీట్ ప్రవేశ పరీక్షలలో దాదాపు 20 లక్షలకు పైగా విద్యార్థులు రాసారన్నారు. ఈ పేపర్ లీకేజ్ జరిగిందని పరీక్ష రద్దు చేయడం జరిగిందని ,దీనికి నైతిక బాధ్యత వహిస్తూకేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని ,మధ్య తరగతి విద్యార్థులకు అన్యాయం చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం కూడా ఇదే హర్యానా బీహార్ రాష్ట్రంలో నీటి పరీక్ష పేపర్ను 30 లక్షల నుంచి 50 లక్షల రూపాయలు వరకు అమ్ముకొని లీకేజ్ చేశారని గుర్తు చేశారు చాలామంది విద్యార్థులు బాగా చదువుకొని నీట్ పరీక్షలు సీటు సాధించుకోవాలని ఆశతో పరీక్షలు రాశారని , పరీక్ష రద్దు కావడం చాలా బాధాకర విషయం అన్నారు. ఈ పరీక్ష రద్దు కావడం తో విద్యార్థుల జీవితాలు తీవ్రంగా నష్టపోతారని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అనాధ వృద్ధులకు దుస్తులు పంపిణీ

**నార్పల మే 12 మనం న్యూస్:** మండలం పరిధిలోని కురుగానిపల్లి గ్రామంలోని చెన్నకేశవ అనాధ వృద్ధాశ్రమానికి గూగూడు ఆంజనేయ స్వామి అర్చకులు కసునూరు వెంకటా చలపతి రాయలు దుస్తులు అందించారు. అనాధ ఆశ్రమంలోని వృద్ధుల కోసం నూతన వస్త్రాలను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా దాత వెంకట చలపతి రాయలు మాట్లాడుతూ.. జీవిత చరమాంకంలోని అనాధ వృద్ధులకు నూతన వస్త్రాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. మానవ ధర్మంగా వృద్ధులకు సేవ చేయడం మహా భాగ్యమని పేర్కొన్నారు. ఇక్కడి అనాధ వృద్ధుల కోసం భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు చంద్రశేఖర్ రెడ్డి, స్రవంతి, పాత్రికేయులు ముల్లా వలి, ఆశాది లక్ష్మీనారాయణ, ఈదులపల్లి షరీఫ్ పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటనను విజయవంతం

**-పుట్టపర్తి సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**
**-లక్ష కోట్ల యుద్ధ విమానాల విడిభాగాల పరిశ్రమతో పుట్టపర్తికి ప్రత్యేక గుర్తింపు**
**-20 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి**



**పుట్టపర్తి, మే 12 మనం న్యూస్:** ఈ నెల 15న పుట్టపర్తిలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తిలో సీఎం సభా వేదిక, పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్, ఏఎస్పీ అంకిత సూరానా తదితర అధికారులతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభా వేదిక, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ మెప్మా గ్రామైక్య సభ్యులు, కూటమి పార్టీల నాయకులతో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి పుట్టపర్తి కేంద్ర బిందువుగా మారబోతుందని పేర్కొన్నారు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో యుద్ధ విమానాల విడిభాగాల తయారీ పరిశ్రమ పుట్టపర్తిలో ఏర్పాటు కావడం గర్వకారణమన్నారు. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 20 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద స్థాయిలో పరిశ్రమను పుట్టపర్తికి తీసుకురావడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటనతో పుట్టపర్తికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించి భారీ ఎత్తున ప్రజలను సమీకరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పామిడిలో వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, మే 12 మనం న్యూస్ :** పామిడి మండల కేంద్రంలో వీరాంజనేయులు నివాసంలో ఘనంగా నిర్వహించిన కుమార్తె, ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ లిఖిత -- చైతన్య మిత్ర వివాహ వేడుకలకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆప్యాయంగా పలకరించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## అపదలో వున్న భక్తులును అదుకొనే అంజనీ పుత్రుడు

**- ఘనంగా అంజన్న జయంతి వేడుకలు**

**కుందుర్పి, మే 12 మనం న్యూస్ :** అపదలో వున్న భక్తులును ఆంజన్నను తమను ఆదుకోవాలని భక్తి శ్రద్ధలతో శరణు కోరితే అదుకొనే అబద్బాంధవుడు అంజనీ పుత్రుడుగా కుందుర్పిలో వెలసిన కోట ఆంజన్న వెరజల్లుతున్నాడు అనడంలో అతిశయోక్తి లేదు. మంగళవారం అంజన్న జయంతి సందర్భంగా జయంతి వేడుకలు అత్యంత ఘనంగాభక్తులు నిర్వహించారు. భక్తులు కోటలో వెలసిన పవనీ పుత్రుడుని సందర్శించి భక్తిశ్రద్ధలతో నియమనిస్టితో పూజించి, పవనీ పుత్రుడా పాహిమాం ,పాహిమాం అంటు నామస్మరణతో శరణు శరణుని వేడుకున్నారు. మంగళవారం మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో స్థానిక కోటలో వెలసిన అతి పురాతనమైన ఆలయం ఘన చరిత్ర కలిగిన కోట ఆంజన్న స్వామి వారికి మలయునూరు వాసి, అర్చకుడు, ధీలిఫ్ లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ అభిషేకం, కుంకుమ అర్చన, పుష్ప అలంకరణ, విశేష పూజలు,మహ మంగళ హారతులును చేపట్టారు. అఖిలేపల్లిలో బొబ్బిలి కుంట అంజన్న,అల్లాపురంలో వడ్రపల్లి అంజన్న ,వడ్డేపాళ్యం ఆలయంలో పూజలు నిర్వహించారు. తొలుత అంజన్నకు అర్చకుడు వేద పండితులు పూజారి దీలిప్ ఆధ్వర్యంలో వివిధ రకాలు సుగంధ పూలు మాలలుతో తులసి, పీతాంబ్రాలుతోను శోభాయ మానంగా అలంకరించడం చూపర్లను విశేషంగా అలరించింది. అంతక మునుపు అంజన్నకు వెండి ముఖ కవచాలతో కాళ్ళకు తోడుగుతో సుందరంగా అలంకరించారు. అంజన్నకు శనివారం, మంగళవారం అత్యంత ప్రీతి కరమైన చాల మంచిరోజు స్వామి వారు భావిస్తారు. స్వామివారిని భక్తాదులు సందర్శించి పూజలు చేసి మెక్కులు చెల్లించి,తమను ఆంజినేయ స్వామి చల్లగా దీవించాలని అనుగ్రహం పొందారు. ఆ స్వామివారిని శనివారం, మంగళవారం. రోజుల భక్తి శ్రద్ధలతో నియమ నిష్టితో




పూజించేలా శాస్త్రోక్తంగా కొలిచినచో భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెరిజల్లుతున్నారు కోట ఆంజనేయస్వామి అనడంలో సందేహం లేదు ,భక్తులలో ప్రగాఢ విశ్వాసం కలగదు . అంజనీ పుత్రుడును కటిక పేదవాడైన దర్శించినచో ఇంట దారిద్ర్యం దరిచేరదు. ఆంజనేయుడు చాలా బలవంతుడు, ధైర్యశాలి ఆయన బలం ఆయనకే తెలియని గొప్ప శక్తివంతుడుని ఆయన శ్రీరాముడి బంటు ప్రతి గ్రామంలోనూ ఆంజనేయ స్వామి ఆలయం వెలియని గ్రామం లేదు. ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి రోజున అంజన్న జయంతి వేడుకలను ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అనంతరం అంజన్న పంచలో విగ్రహాన్ని ట్రాక్టర్ వాహనంపై అధిష్టింపజేసి పచ్చటి ఆరటి కొబ్బరి ఆకులు తోరణాలతో, పూలమాలలుతో అలంకరించి ఆలయం నుంచి గ్రామ ప్రధాన వీధుల గుండా శేమి వృక్షం చివరదాకా మేల తాళాలు తప్పట్లో మోదుతో నడుమ గ్రామెత్సవాన్ని అత్యంత ఘనంగా చేపట్టారు . అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ, అర్చకుడు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.